ఇలాంటి ప్రతిఫలాన్నే ఇస్తాము’ ఇబ్రాహీం (అ) త్యాగానికి మెచ్చిన దైవం కొడుకును రక్షించాడు. ఈ తండ్రీకొడుకుల త్యాగాన్ని స్మరించడానికి జిల్‌హజ్జ్ నెల10వ తేదీన యావత్ ముస్లిం ప్రపంచం ఈదుల్ అజ్‌హా (బక్రీదు పండుగ) జరుపుకుంటుంది. దీని గుర్తింపుగానే అంతిమ దైవప్రవక్త ముహమ్మద్(స) ఖుర్బానీ చెయ్యమని ఆజ్ఞాపించారు. దైవం పట్ల మన విధేయతను తెలియపరచడానికి. జీవితపు ప్రతి రంగంలో దైవాజ్ఞకే ప్రాధాన్యత ఇస్తామని మనం ఆచరణాత్మకంగా నిరూపించగలగాలి. ఇదే ఈదుల్ అజ్‌హా స్ఫూర్తి.

ఈ సందర్భంగా దైవమార్గంలో మన మనోవాంఛలు, భావోద్వేగాలు అమితంగా ప్రేమించే వస్తువులు ఏ మేరకు త్యాగం చేస్తున్నామో ప్రతి ఒక్కరూ ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. నైతికత, మానవత, ప్రేమ, సౌభ్రాతృత్వం ప్రాతిపదికన మనదేశ నిర్మాణానికి, ఉత్తమ సమాజ స్థాపన ద్వారా దేశ ప్రగతికై మన పూర్వీకుల త్యాగాలు మన కృషి మైలురాయిగా నిలవాలని, ప్రతి మంచి కార్యానికి సర్వ సృష్టికర్త అయిన అల్లాహ్ ఉత్తమ ప్రతిఫలాన్ని ప్రసాదించాలని వేడుకుంటూ...

భారతీయ సోదర సోదరీమణులందరికీ ఈదుల్ అజ్‌హా (బక్రీదు పండుగ) శుభాకాంక్షలు.

# ఈదుల్ అజ్’హా

## త్యాగాల పండుగ

బక్రీద్ పండుగ

సంప్రదించండి

**ఇస్లామిక్ ఇన్ఫర్మేషన్ సెంటర్**

**Toll Free 1800 572 3000**

**మౌలిక విషయాలు**
తెలుసుకుందాం

Toll Free
**1800 572 3000**

iicindia.in | india_iic
india_iic | indiaiic
indiaiic

అసాధ్యాలుగా, కఠినాతి కఠినంగా ముద్రపడి శతాబ్దాలు గడిచినా సాధ్యంకాని ఎన్నో కార్యాలు సయితం కొందరి త్యాగాల వల్ల సుసాధ్యమయి పోతాయి. చరిత్రపుటల్లో వివిధ రంగాలకు చెందిన త్యాగధనుల గాథలు, వారి త్యాగాలు చదివినప్పుడు మనకు ఎంతో ప్రేరణ కలిగిస్తాయి. ఇలాంటి త్యాగమయులను ప్రపంచం చిరకాలం గుర్తుంచుకుంటుంది. జాతుల, సమాజాల, దేశాల ప్రగతి, వికాసానికి త్యాగమే కీలకం. సమర్థవంతమైన నాయకత్వం సైతం త్యాగం నుంచే పుట్టుకు వస్తుంది.

ఐన్‌స్టీన్, గెలీలియో, సింద్ ఇబ్నెఅలీ, ముహమ్మద్ ఇబ్నె మూసా... లాంటి వారి త్యాగాల వల్ల సైంటిఫిక్ విప్లవం, తెల్లజాతి వారి జాత్యహంకారానికి విరుద్ధంగా నెల్సన్ మండేలా, మార్టిన్ లూథర్‌కింగ్‌ల త్యాగాలు, హైతి విప్లవం, ఈరాన్ విప్లవం, క్యూబా విప్లవం, టర్కీ విప్లవం, అమెరికా విప్లవం, ఫ్రాన్స్ విప్లవం... భారత స్వాతంత్ర్య సంగ్రామానికి పునాది రాళ్ళయిన సిరాజుద్దౌలా (1757), పరాయి పాలనాధికారుల దోపిడిని ఎదుర్కొన్న యోధుడు మీర్‌ఖాసిం (1777) ఆంగ్లేయులను తరిమివేయడానికి జీవితాంతం పోరాడిన హైదర్ అలీ (1722–82) మేము సైతం అంటూ మహిళా లోకానికి ప్రాతినిధ్యం వహించి బ్రిటీష్ సైనిక బలగాలను సవాల్ చేసిన బేగం హజరత్ మహల్ (1874), బ్రిటీష్‌సైనిక తుపాకులకు ఎదురొడ్డి నిలిచిన వీర వనిత బేగం అజీజున్ (1832– 57), దేశ విముక్తి కోసం ఉరి కంబాన్ని లెక్కచేయని సాహసి హబీబా బేగం (1833–1857) ఇలా ఎందరో... త్యాగమూర్తుల త్యాగాలు.

ఈదుల్ అజ్‌హా (బక్రీదు పండుగ)కు కారణం కూడా ఒక గొప్ప త్యాగమూర్తి యొక్క త్యాగమే. దైవప్రవక్త హ(జ్రత్ ఇ(బ్రాహీం(అ). ఈయన జీవితమంతా త్యాగాలమయం. ఈ బ్రహ్మాండమైన విశ్వానికి సృష్టికర్త ఒక్కడే. ఆయన్నే ఆరాధించాలి, ఆయన అధీనంలోనే వ్యాధి – స్వస్థత; లాభనష్టాలు; జీవన్మరణాలున్నాయి. 'ఆ సృష్టికర్త అయిన దైవానికి ఎవరినీ భాగస్వాములుగా, సహవర్తులుగా చేయరాదు' అని ప్రకటించిన కారణంగా కన్నవాళ్ళు, ఉన్న ఊరు సయితం హ(జ్రత్ ఇ(బ్రాహీం(అ)కు దూర మయ్యాయి. ఆయన్ని భయంకరమైన అగ్ని గుండంలో పడవేశారు. ఆయన ఏమాత్రం అధైర్య పడలేదు. దైవ సహాయంతో అగ్నిగుండం నుండి బయటపడ్డారు. అగ్ని ఆయన్ను కాల్చలేదు. చివరకు ఆయన్ని దేశాన్నుండి బహిష్కరించారు. ఆయన ఉత్తమ సంతానం కోసం దైవాన్ని వేడుకోగా వృద్ధాప్యంలో ఆయన మొరను ఆలకించి, హ(జ్రత్ ఇస్మాయీల్(అ) అనే సత్‌శీలుడయిన కొడుకును ప్రసాదించాడు. లేకలేక కలిగిన సంతానంపై మురిసి పోక ముందే దైవం మరో అగ్నిపరీక్ష పెట్టాడు. భార్యా బిడ్డల్ని జనసంచారం లేని మక్కా ఎడారి ప్రాంతంలో వదిలిపెట్టమని దైవాజ్ఞ. హ(జ్రత్ ఇ(బ్రాహీం(అ) ఈ పరీక్షనూ ఎదుర్కొన్నారు. దైవాజ్ఞను తు.చ తప్పక పాటించారు. భార్య హాజిరా, పసివాడు ఇస్మాయీల్ (అ)ను ఎడారిలో వదిలి వచ్చారు. ఆ ఇస్మాయీల్ యవ్వన దశకు చేరుకున్నప్పుడు మరో కఠిన పరీక్ష...లేకలేక వృద్ధాప్యంలో కలిగిన కొడుకుని దేవుని ఆజ్ఞపై తన చేతులారా బలి చేయవలసిన పరిస్థితి తండ్రికి ఎదురయ్యింది. తండ్రి ఈ దైవాదేశాన్ని ప్రాణ సమానమైన– ప్రియాతిప్రియ మైన కొడుకుకు వినిపించినప్పుడు, నాన్న! మీకు లభించిన ఆదేశాన్ని పాటించండి.దైవం కోరితే నన్ను సహనశీలునిగా చూస్తారు అన్నాడు విధేయుడైన ఆ కొడుకు.

దైవవాణి ప్రతిధ్వనించింది. 'ఇ(బ్రాహీం! నీవు కలను నిజంచేసి చూపించావు. సత్కార్యం చేసేవారికి మేము